# ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టాలి

**మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

నెల్లికుదురు, మే 26: వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పట్టభద్రుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతు బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టం కట్టాలని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిత్యం ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతోందని, పెద్దల సభలో పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేంకు గ్రాడ్యుయేట్లు, మేధావులు రాకేశ్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాలకు శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేశ్, యూత్ విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు యాకాంత్ గౌడ్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, ప్రశాంత్, ఎడ్ల మహేశ్, రాజు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో నర్మద

# త్వరగా పనులు పూర్తి చేయాలి

తొర్రూరు, మే 26: పాఠశాలలు పునఃప్రారంభ సమ యం సమీపిస్తున్న తరుణం లో పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఈవో నర్మద ఆదేశించారు. ఆదివారం మండలంలోని వెంకటాపురం మం డల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న విద్యుత్, సివిల్ పనులను ఆమె పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం మంజూరు చేసిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయులు జూన్ ఒకటి వరకు ఖచ్చితంగా పనులను పూర్తి చేయించాలని, లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వ ఆదేశాలతో చేపడుతున్న పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పూర్తి చేసి నూతన విద్యా సంవత్సరంలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, ఏఈ రవితేజ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాధవి ఉన్నారు.

# మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు

**'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందించిన అధికారులు**

డోర్నకల్, మే 26: తోడేళ్లగూడెం శివారులో ఎస్సారెస్పీ కాల్వ పక్కన మిషన్ భగీరథ పైపు లైన్‌కు సంబంధిత అధికారులు మరమ్మతులు చేయించారు. నాలుగు రోజులుగా పైపులైన్ లీకేజీ కావడంతో తాగునీరు వృథాగా పోతుండడంతో నమస్తే తెలంగాణ దినపత్రికలో ఆదివారం కథనం ప్రచురితమైంది. వెంటనే స్పందించిన సంబంధిత అధికారులు ఎక్స్‌కవేటర్ సాయం తో మరమ్మతులు చేయించారు. ఇం దుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

తొర్రూరు: సిబ్బందికి సూచనలిస్తున్న అధికారులు

నర్సింహులపేట: సామగ్రితో వెళ్తున్న ఎన్నికల సిబ్బంది

డోర్నకల్‌లో..

పెద్దవంగర: పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

దంతాలపల్లిలో..

# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్**
- **మహబూబాబాద్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ పరిశీలన**

కురవి: కేంద్రం వద్ద లిస్ట్‌ను అంటిస్తున్న సిబ్బంది

మహబూబాబాద్, మే 26: వరంగల్-ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. నేడు ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఫాతిమా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సవ్ టొప్పో, ఎం డేవిడ్‌తో కలిసి కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లాలోని ఓటర్లు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకొని నిజాయితీపరుడైన నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ఓటు వేయాలనే సమాచారాన్ని తెలిపే బ్యానర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించామని తెలిపారు. జిల్లాలోని 18 మండల కేంద్రాల్లో 36 పోలింగ్ డివిజన్ కేంద్రాలైన మహబూబాబాద్‌లోని ఫాతిమా హైస్కూల్, తొర్రూరులోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు సామాగ్రిని పంపిణీ చేశామన్నారు. 8 రూట్లలో 8మంది సెక్టోరియల్ అధికారులను నియమించామని, 39 మంది ప్రిసైడింగ్ అధికారులు, ఏపీవోలు, వోపీవోలు 137 మంది, 40 మంది మైక్రో అబ్జర్వర్లను సైతం నియమించినట్లు పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ స్టేషన్ల వారీగా మెటీరియల్స్‌తో సహా బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తు మధ్య తరలించామన్నారు. మొత్తం ఓటర్లు 34,933 మంది కాగా, 22,948 మంది పురుషులు, 11,985 మంది స్త్రీలు తమ ఓటు హక్కును ఆన్‌లైన్ ద్వారా సమోదు చేసుకున్నారని వివరించారు. మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, తహసీలార్ భగవాన్‌రెడ్డి, పోలింగ్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

తొర్రూరు/ నర్సింహులపేట/ నెల్లికుదురు/ కురవి/ డోర్నకల్/ పెద్దవంగర/ దంతాలపల్లి/ చిన్నగూడూరు: తొర్రూరు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణలో నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో 1000 నుంచి 1,173 వరకు ఓటర్లను కేటాయించారు. ఆదివారం పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రితో కేంద్రాలకు చేరుకోగా ఎన్నికల నిర్వహణ తీరుపై అధికారులు సూచనలిచ్చారు. అదనపు కలెక్టర్ డేవిడ్ తొర్రూరులోని పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి సూచనలు చేశారు. తహసీల్దార్ వినోద్, అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నర్సింహులపేట మండలంలోని 22 గ్రామాల్లో 1,177మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నారని, వీరు ఓటు వినియోగించుకునేందుకు 165, 166, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సెక్టర్ అధికారి రామకృష్ణ తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని, పోలింగ్ కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలో ఉంటుందన్నారు. విద్యుత్, తాగునీరు, వెబ్ కెమెరా ఏర్పాటు, నిత్యం పర్యవేక్షణ ఉంటుందన్నారు. నెల్లికుదురు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ రాజు తెలిపారు. మొత్తం 1,893 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 167, 168 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కురవి, సీరోలు మండల కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కేంద్రాలకు అధికారులు సామిగ్రిని తీసుకొచ్చారు. డోర్నకల్ జడ్పీహెచ్ ఎస్ పాఠశాల 183 పోలింగ్ స్టేషన్‌లో 1,058 మంది, 184 పోలింగ్ స్టేషన్‌లో 969 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు అధికారులు తెలిపారు. పెద్దవంగర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్నికల నిర్వహణ సిబ్బంది చేరుకున్నారు.

చిన్నగూడూరు: హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కేంద్రం

మహబూబాబాద్: ఎన్నికల సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

# అధిక ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలి

- **కార్పొరేట్ విద్యాసంస్థల ఆర్థిక దోపిడీని అరికట్టాలి**
- **నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**
- **విద్యార్థి సంఘాల నాయకులు**

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మధు

మహబూబాబాద్, మే 26 : ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్, నాయకుడు గుగులోత్ సూర్యప్రకాశ్ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో 'రాష్ట్రంలో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం-ఆవశ్యకత'పై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చూడడమే లక్ష్యంగా పాఠశాల ఫీజు నియంత్రణ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. కొన్ని పాఠశాలలు ప్రతి విద్యా సంవత్సరంలో 10శాతం నుంచి 30 శాతం వరకు ఫీజులను పెంచి నిరుపేదలను ఆర్థికంగా దోచుకుంటున్నాయని వెల్లడించారు. ఎల్‌కేజీ ఫీజులు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు, ఇంటర్నేషనల్ పేరుతో నర్సరీ నుంచి దాదాపు రూ.4 లక్షల వరకు వసూలు చేస్తున్నారని, దీంతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోందని, దీనిని తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని కోరారు. ప్రొఫెషనల్ కోర్సులకు సంబంధించి తెలంగాణ అడ్మిన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) తరహాలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల పర్యవేక్షణ, నియంత్రణ కమిటీలను వేసేలా చట్టం తీసుకురావాలని, ఇందులో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు, జిల్లా విద్యాశాఖ అధికారి నామినేట్ చేసిన పేరెంట్స్ ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశ వ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలులో ఉన్నదని గుర్తు చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు అలువాల వీరయ్య, రైతు సంఘం బాధ్యుడు గునిగంటి రాజన్న, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్లె రామ్మూర్తి, కేజీకేఎస్ నాయకుడు గునిగంటి మోహన్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, వీజేఎస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ నాయకులు సింహాద్రి, వీరేందర్, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్సీ పరామర్శ

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, మే 26: జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేసన్‌రెడ్డి తల్లి, సికింద్రాబాద్ తండా మాజీ సర్పంచ్ కోడూరు రంగనాయకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రంగనాయకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ వెంట పార్టీ నాయకులు గుగులోత్ శ్రీరాంనాయక్, వనజ ఉన్నారు.

# గ్రామీణ వైద్యులపై దాడులు మానుకోవాలి

తొర్రూరు, మే 26: ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ ప్రథమ చికిత్స చేస్తున్న గ్రామీణ వైద్యులపై దాడులు మానుకోవాలని ఆర్ ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపురపు వెంకన్నగౌడ్, తొర్రూరు మండల గౌరవ అధ్యక్షుడు సింగారపు భీమయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ధర్మారపు హనుమంతు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వెయ్యి మందికి ఒక ప్రభుత్వ వైద్యుడిని నియమిస్తే తాము స్వచ్ఛందంగా ప్రథమ చికిత్స చేయడం మా నుకుంటామని, లేకుంటే సంఘం ఆధ్వర్యం లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకన్న, సీనియర్ గ్రామీణ వైద్యుడు కడియం విశ్వనాథం, మండల కమిటీ సభ్యులు గడ్డం రాజమౌళి, భిక్షపతి, ఐలయ్య, వెంకటేశ్, పెద్ది అనిల్, మనోహర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

డోర్నకల్ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

# విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

మహబూబాబాద్ రూరల్, మే 26: జిల్లా కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 1989-90 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు 34 ఏండ్ల తర్వాత కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా సందడి చేశారు. అనంతరం గురువులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, మహేందర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బోనగిరి ప్రసాద్, రోలకంటి ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రవి, అంజు, భాగ్యలక్ష్మి, లలిత, అనురాద తదితరులు పాల్గొన్నారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: డోర్నకల్ పట్టణంలోని యూపీఎస్ పాఠశాలలో 1991-1992 సంవత్సరం ఏడో తరగతి చదివిన విద్యార్థులు రైల్వే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం స్నేహితులందరూ సహపంక్తి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు శ్రీకాంత్, యాకయ్య, వీరస్వామి, రమేశ్, యూకూబ్ పాషా, వెంకట నారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు

- **మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్**
- **వైభవంగా కోరగట్టు లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణ మహోత్సవం**

మొక్కులు సమర్పిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

నెల్లికుదురు, మే 26: ఆలయాలు ప్రశాంతతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. మండలంలోని నర్సింహులగూడెంలో మూడు రోజులుగా కోరగట్టు లక్ష్మీనర్సింహస్వామి జాతర ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం రాత్రి స్వామి కల్యాణ మహోత్సవం జరిపారు. ఆదివారం ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. బండ్లు తిరుగు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత అవసరమని, అప్పుడే మనిషి ఆరోగ్యంగా ఉంటాడన్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. ఆలయ చైర్మన్ మద్దినేని ఐలయ్య, డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రంజిత్‌రెడ్డి, సతీశ్, గుట్టయ్య, పొన్నం నారాయణ పాల్గొన్నారు.

# హనుమాన్ నగర సంకీర్తన

మహబూబాబాద్ రూరల్, మే 26: పట్టణంలోని పాత బజార్ హనుమంతుడి గడ్డలో ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ నగర సంకీర్తనను గురుస్వామి బమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కోలాటాలు, నృత్యం చేసి హనుమాన్ నామస్మరణతో ర్యాలీ నిర్వహించారు. దాసరోజు సందీప్‌శర్మ, అర్చకులు, మాలధారులు పాల్గొన్నారు.

# రైలు నుంచి జారిపడి ఒకరి మృతి

కేసముద్రం, మే 26: రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కేసముద్రం- తాళ్లపూసపల్లి గ్రామాల మధ్య ఆదివారం జరిగింది. రైల్వే అధికారి సుదర్శన్ కథనం ప్రకారం.. 45 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని మూగ వ్యక్తి రైలు నుంచి 427/14-16కిలో మీటర్ రాయి వద్ద జారిపడగ తలకు గాయమవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృత దేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖానలో భద్రపరిచారని, తెలిసిన వారు 97017 47014, 87126 58585 సెల్ నంబర్‌లో వివరాలు తెలుపాలని పేర్కొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి..

డోర్నకల్, మే 26: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని జోగ్య తండాలో ఆదివారం జరిగింది. సీఐ ఉపేందర్‌రావు కథనం ప్రకారం.. జోగ్య తండాకు చెందిన చందావత్ వీరన్న (48) ఓ రైతు వద్ద జీతానికి పనిచేస్తున్నాడు. వారం రోజులుగా మద్యం తాగుతూ ఇంట్లో భార్యతో గొడవ పడి మనస్తాపానికి గురై ఈనెల 21న మధ్యాహ్నం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఖమ్మం ఏరియా దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందు తూ వీరన్న ఆదివారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. మృతు డి భార్య పార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# అన్నదమ్ముల మధ్య ఘర్షణ

మహబూబాబాద్ రూరల్, మే 26: తల్లి సంరక్షణ విషయంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ అయింది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని వేంనూరు గ్రామానికి చెందిన డొంకని వెంకన్న, రమేశ్ తల్లి సంరక్షణ విషయంలో తరచుగా గొడవ పడుతున్నారు. ఆదివారం ఉదయం ఇదే విషయంలో ఇద్దరి మధ్య గొడవ అవగా తమ్ముడు రమేశ్ అన్న వెంకన్నను కర్రతో తలపై కొట్టాడు. దీంతో దీంతో తలకు తీవ్రమైన గాయమవడంతో స్థానికులు ఏరియా దవాఖానకు తరలించారు. బాధితుడు వెంకన్న పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

# పాఠశాలకు ప్యూరిఫయర్ బహూకరణ

హెచ్ఎంకు ప్యూరిఫయర్‌ను అందిస్తున్న విద్యార్థులు

కొత్తగూడ, మే 26: మండలంలోని పొగుళ్లపల్లి జడ్పీ హెచ్ఎస్ ఎస్‌లో 2022-23 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం తాగునీటి శుద్ధికోసం వాటర్ ప్యూరిఫయర్‌ను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ వజ్ల నాగలక్ష్మి చేతులమీదుగా హెచ్ఎం విష్ణువర్ధన్‌కు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పరీక్షల కార్యదర్శి నెల్లుట్ల భాస్కర్, విద్యార్థులు ప్రేమ్‌కుమార్, పరకాల మణికంఠం, మధుకర్, దుశాంత్, నితిన్, పవన్, నందిని, ఉషశ్రీ, శ్రీజ పాల్గొన్నారు.

# కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో వృద్ధుడికి ఫిట్స్

డోర్నకల్, మే 26: తిరుపతి-ఆదిలాబాద్ వెళ్లే కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లో నిజామాబాద్ జిల్లా కోస్గీ గ్రామానికి చెందిన వృద్ధుడు సుంకరి బాబురావుకు ఫిట్స్ వచ్చింది. దీంతో డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో అతడిని దించి 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. ప్రస్తుతం బాబురావు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

సాయి ఆయిల్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న నారాయణ

# సాయి ఆయిల్ స్టేషన్ ప్రారంభం

డోర్నకల్, మే 26: గొల్లచర్ల క్రాస్‌రోడ్డులో సాయి ఆయిల్ స్టేషన్‌ను ఆదివారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు కళ్లెపు నారాయణ పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి ఆయిల్ స్టేషన్‌ను వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాహనదారులకు నాణ్యమైన డీజిల్, పెట్రోలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయిల్ స్టేషన్ యజమాని కళ్లెపు సతీశ్‌కుమార్‌గౌడ్, మేకపోతుల వెంకన్న, ఉప్పయ్య, కళ్లెపు వెంకన్న, శ్రీను, రఘు, అశోక్, కోబల్ నాయక్, ప్రసాద్, చందు, సంతోష్, మహేశ్, రవి, చారీ, శ్రీను, సైదులు, రామకృష్ణ పాల్గొన్నారు.

# విస్సంపల్లి జీపీకి బెంచీల వితరణ

చిన్నగూడూరు, మే 26: విద్యుత్ శాఖలో డీఈ(జనగాం)గా పని చేస్తున్న కంచనపల్లి ఉపేందర్-రజితకుమారి దంపతులు తమ స్వగ్రామం విస్సంపల్లిలో ఆదివారం రూ.25 వేల విలువైన బెంచీలను వితరణ చేశారు. గ్రామ పంచాయతీ, బస్టాండ్ సెంటర్లలో గ్రామస్తులకు అందుబాటులో ఉండేలా బహూకరించారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ వృత్తి రీత్యా ఎక్కడ ఉన్నా స్వగ్రామంలో లైబ్రెరీ ఏర్పాటు, గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మంఘపతిరావు, స్నేహితులు దయానంద్, కాలునాయక్, ఉపేందర్‌ను అభినందించారు. కార్యక్రమంలో స్వేచ్ఛ, స్వేతన్, లింగన్న, సుధాకర్, వెంకన్న, కాలీబ్, శ్రీశైలం, రాజేశ్ ఉన్నారు.

# లారీని ఢీకొన్న ఆటో.. ఇద్దరికి తీవ్ర గాయాలు

నర్సింహులపేట, మే 26 : ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఆటో ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్‌తో పాటు మహిళకు తీవ్ర గాయాలైన ఘటన మండలంలో ఆదివారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన లారీ జగ్గుతండా శివారులోని జాతీయ రహదారి పక్కన నిలిపి ఉన్నది. ఈ క్రమంలో దంతాలపల్లి నుంచి మరిపెడ వెళ్తున్న ఆటో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టడంతో మరిపెడ మండలం ఎల్లంపేట మెగ్యా తండాకు చెందిన డ్రైవర్ భూక్యా భావ్‌సింగ్ తోపాటు దంతాలపల్లికి చెందిన దర్శనాల రాములమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కానిస్టేబుల్ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108లో తొర్రూరు దవఖానకు తరలించారు.

# గణపతి సచ్చితానంద స్వామి జన్మదిన వేడుకలు

కేసముద్రం, మే 26: గణపతి సచ్చితానంద స్వామి జన్మదినం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రాంగణంలో నిర్వాహకులు, భక్తులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. దత్త హ్యూమస్ సర్వీసెస్ వలంటీర్లు, భక్తులు పాల్గొనగా, అన్నదానం చేశారు. వెలిశాల దయానంద్, ఏకాంతం, శంకర్, విజయభాస్కర్‌రెడ్డి, వంశీ, మోహన్ పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల సందడి

ఆలయ ఆవరణలో బారులు తీరిన భక్తులు

కురవి, మే 26: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయం ఆదివారం భక్తులతో కోలాహలంగా మారింది. వీరభద్రస్వామిని దర్శించుకునేందుకు బారులు తీరారు. స్వామి దర్శనం అనంతరం భద్రకాళీ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు, సత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.

కనువిందు చేస్తున్న మే పుష్పం

# విరబూసిన 'మే' పుష్పం

బయ్యారం, మే 26: ఏడాదికోసారి